ప్రజాశక్తి

Vol. 2, no. 21

(Jan. 23, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 21

(Jan. 23, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] — బెజవాడ 23—1—47 గురువారం — [సంచిక 21

రంగూన్‌లో కమ్యూనిస్టు ప్రదర్శనం

లండన్, జనవరి 21

బర్మా ప్రభుత్వోద్యోగుల ఇక్కడి బర్మా కార్యాలయానికి పంపిన ఒక కేబుల్ వార్తనుబట్టి, 450 మంది కమ్యూనిస్టులు ఈవేళ రంగూన్ వుంచీధులలో పెద్ద ఊరేగింపు జరిపారు. వారు ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో ప్రవేశిస్తుంటే, పోలీసులు లాఠీఛార్జిచేసి, బాష్పవాయువు ప్రయోగించారట. 22 వ్రతు అరెస్టుచేయబడ్డారు. వారిలో 18 గురు ఆసుపత్రిలో చేర్పబడ్డారు.

పడవల్లో 450 బస్తాల దొంగబియ్యం

వర్ఫఫూరు కాల్వలో బెజవాడగ్రామం దగ్గర 450 బస్తాలబియ్యంతో రెండుపడవలు పట్టుబడ్డాయి. ఈబియ్యం శ్రీ వాసవి కవరమిల్లు వరమేశ్వర రైస్‌మిల్లునుండి వివర చోట బాగా సుబ్బారావు అండ్ సన్స్‌వారి తుమ్మలపల్లి పడవవారి దగ్గర దొరికిన బియ్యంలో వుంది.

కలకత్తాలో విద్యార్థి ప్రదర్శనాలమీద కాల్పులు

18 ఏళ్ల యువకుని ఆహుతి

వీట్ - నామ్ ఉత్సవాల్లో 200 మందికి గాయాలు

కలకత్తా, జనవరి 21

నేడు కలకత్తా కాలేజీల, హైస్కూళ్ళ విద్యార్థులు వీట్-నామ్ దినోత్సవ సందర్భములో పెద్ద ఊరేగింపులు బయలుదేరతీశారు. హిందూ-ముస్లిం విద్యార్థులు కలిసి ఊరేగింపులలో పాల్గొన్నారు. ప్రతి పాఠశాలవద్దనుంచి విద్యార్థుల ఊరేగింపులు నడిచి యూనివర్సిటీ కాలేజీ మైదానంలో సమావేశమై వళ బయలుదేరవలిచారు.

అన్ని చోట్లా పోలీసులు, సాయుధదళాలు ప్రధానమైన మొగలవద్ద కాపలా పెట్టబడ్డారు. వారు ఊరేగింపులను ఎక్కడికక్కడ ఆపివేయడానికి ప్రయత్నించారు. కాలేజీ వీధిలో సాగుతూన్న ఒక ఊరేగింపును పోలీసులు అడ్డగించారు. కాని వారు చెదిరిపోవడానికి నిరాకరించారు.

వెంటనే విద్యార్థులపై లాఠీఛార్జి చేయబడింది. అది ఫలవంతం కాకపోయేటంతకు, బాష్పవాయువు ప్రయోగించారు.

హాతీబాగాన్ బజారువద్ద పోలీసులు అటుపంబిచే మరొక ఊరేగింపును ఆపివేశారు. కాని, విద్యార్థులు రోడ్లకడ్డంగా కూర్చుండి కదలడానికి నిరాకరించారు. పోలీసులు లాఠీఛార్జి చేశారు. అది సఫలం కాకపోతే బాష్పవాయువునుకూడా ఉపయోగించారు.

జగుబాబూ బజారులోకూడా ఇదేవిధంగా విద్యార్థుల ఊరేగింపును పోలీసులు అడ్డగించారు. కాని, వారు రోడ్డుమీద కూర్చుని, కదల నిరాకరించారు.

ఈ విధంగా పోలీసులు అటకాయించినా, లాఠీఛార్జీలు, బాష్పవాయు ప్రయోగాలు జరిగినా చాలాఊరేగింపులు కాలేజీముందుకు ప్రోగుపడగలిగినాయి. వారిని కాలేజీ ఆవరణలో ప్రవేశించకుండా ఆపేటందుకు పోలీసులు చాలామార్లు లాఠీఛార్జిచేశారు. 3 మార్లు బాష్పవాయువు ప్రయోగించారు. కాని, విద్యార్థులు లొంగలేదు

చివరకు పోలీసులు తుపాకులు కాల్చారు. చాలామందిని అరెస్టుచేశారు.

తుపాకీ దెబ్బలవల్లనైతేనేం,లాఠీఛార్జీలతోనైతేనేం, 200 మందికిపైగా గాయపడ్డారని తెలుస్తూంది. చనిపోయినవారి సంఖ్య తెలియ లేదు. 18 ఏండ్ల యువకుడు మరణించిన వారిలో ఒకడు.

కాల్పులు జరిగినాకకూడా విద్యార్థులు ఆ ప్రదేశంనుండి కదలలేదు. కాలేజీగేటు కెదురుగా రోడ్డుపైన కూర్చున్నారు.

తాత్కాలిక కేంద్రప్రభుత్వ నాయకుడు పండితనెహ్రూ, భారతీయులందరూ వీట్-నామ్ స్వాతంత్ర్యపోరాటంపట్ల సానుభూతి సహకారాలు, ప్రకటించాలని మొన్న మొన్ననే ప్రకటించారు. అపని చేయబూనిన కలకత్తా విద్యార్థులపై బెంగాలు ప్రభుత్వం ఈవిధంగా విరుచుకుపడింది.

కలకత్తాలో హర్తాళ్

కలకత్తా, జనవరి 22

నిన్న విద్యార్థులపై లాఠీఛార్జి చేయటం, తుపాకులు కాల్చటం మొదలగు దురంతాలను ఖండిస్తూ హర్తాళ్ చేయవలసిందని కార్మికసంఘాల ప్రతినిధులు, విద్యార్థి ప్రతినిధులు కలకత్తావాసులకు విజ్ఞప్తి చేశారు.

నేడు నగరం అంతా హర్తాళ్ జరిగింది. విద్యార్థులు, కార్మికులు దళాలుగా బయలుదేరి వీధులలో పికెటింగ్ చేశారు. కొన్ని చోట్ల విద్యార్థులు రోడ్లమీద పడుకొని కార్లు, బస్సు కదలకుండా చేశారు.

కలకత్తా కాల్పులపై నిరసనగా హర్తాళ్

ఢిల్లీ రాష్ట్ర విద్యార్థిఫెడరేషను కార్యవర్గ కలకత్తాలో విద్యార్థులపై జరిగిన కాల్పులను ఖండిస్తూ ఒక ప్రకటన చేశారు. కాల్పులను ఖండిస్తూ బుధవారం (22 తేదీ) ఢిల్లీలోని విద్యార్థులంతా హర్తాళ్ చేయవలసిందని ప్రకటించారు.

మద్రాసులోకూడ వీట్‌నామ్ దినోత్సవం

మద్రాసులో కూడ విద్యార్థులు వీట్ నామ్ దినోత్సవం జరిపారు. సాయంకాలం బహిరంగ సభ జరపబడింది.

జబ్బల్పూర్ టీచర్ల బైఠాయింపు సమ్మె

మధ్యవర్తి సంఘ నియామకం

జబ్బల్పూరు, జనవరి 21

జబ్బల్పూరులోని మహారాష్ట్ర హైస్కూలు ఉపాధ్యాయులు తమ కోరికల కొరకై 12 రోజుల క్రితం ప్రారంభించిన బైఠాయింపు సమ్మె మధ్యవర్తి సంఘ నియామకం వలన నిలిపివేయబడింది. సంఘంలో సభ్యులు 15 మంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ప్రతినిధుల 5 గురు,మానేజిమెంటు, టీచర్లు, చెరి అయిదుగురు ప్రతినిధుల్ని పంపుతారు.

వార్లీ ప్రజానాయకురాలి అరెస్టు

బొంబాయి, జనవరి 21

శ్రీమతి గోదావరి పెరులేకర్ కేంద్ర కమ్యూనిస్టుపార్టీఆఫీసులోవుండగా,బొంబాయి పోలీసులు ఆమెను నేడుఅరెస్టుచేశారు. ఈమె ముఖ్యనిస్టు రైతు నాయకురాలు. వార్లీలలో నూతన జాగృతి కల్గించిన కమ్యూనిస్టులలో ఒకరు. బొంబాయి ప్రభుత్వం యీ మధ్యనే ఈమెను ఠాణాజిల్లా (వార్లీలుండే ప్రాంతం)లోప్రవేశించగూడదనినిషేధించింది

ప్రజానాయకులపై దొంగతనపు నేరం

కటక్, జనవరి 19

బరంబా సంస్థానంలో కొత్తగా ప్రజామంత్రి ఏర్పరచబడింది. కపిలషాహూ, మరి అయిదుగురు నాయకులు కార్యవర్గానికి ఎన్నుకోబడ్డారు.

ఇప్పుడు సంస్థాన ప్రభుత్వం ఆ ఆరుగురిని అరెస్టు చేయించింది. కపిలషాహూ ప్రక్క ఇంటినుంచి గోగునార ఎత్తుకవచ్చారని కేసు పెట్టారు. మిగిలినవారిమీదకూడా అదేమాదిరిగా చిన్నచిన్న దొంగతనపు నేరాలు మోపారు. వారికి జామీనుకూడా నిరాకరించారు.

సలాంకన్య నిరాహారవ్రత సమాప్తి

శిరోంధీ, జనవరి 20

గాంధీజీ తూర్పు బెంగాల్‌లో పర్యటన ప్రారంభించిన తర్వాత అంతుస్ సలాంకన్య (గాంధీజీ శిష్యురాలు) హిందూ — ముస్లిం సామరస్యానికి నిరాహారవ్రతం ప్రారంభించింది ఒక హిందూ కుటుంబం యొక్క పూజాగృహంనుంచి ఎవరో ఒక కత్తిని దొంగిలించుకుపోయారట దాన్ని తిరిగి యిచ్చేవరకూ ఆహారం తీసుకోను— అని ఆమె శపథం పూనింది. ఈ వేళ 25వ రోజు, ఆమె ప్రాణాపాయస్థితిలో ఉండడం చూచి, స్థానిక ముస్లిం పెద్దలు గాంధీజీ ఆవరణలో సమావేశమయారు, మైనారిటీ ప్రజలకు (హిందువులు) తాము యికమీద పూర్తిరక్షణ యిస్తామని వారు హామీ యిచ్చారు. దానిమీద గాంధీజీ తన శిష్యురాలిని నిరాహారవ్రతం మానమని సలహాయివ్వగా, ఆమె మానివేసింది. గాంధీజీ ఒకకప్పుతో నారింజరసం ఆమెనోటికి అందించి, త్రాగించారు.

కొట్లాటలు జరిగిన హాజీగంజ్, ఫరీద్ గంజ్, చాంద్‌పూర్ ఠిక్కాలలో కూడా గాంధీజీ కాలినడకను ప్రయాణం చేయడానికి నిశ్చయించుకున్నాడట.

భారతదేశం స్వతంత్ర రిపబ్లిక్కుగా ఉంటుంది

రాజ్యాంగసభలో నెహ్రూ తీర్మాన ఆమోదం

ఢిల్లీ, జనవరి 21

ఈవేళ రాజ్యాంగనిర్మాణసభలో పండిత నెహ్రూ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. భారతదేశం స్వతంత్ర రిపబ్లిక్‌గా ఉంటుందని, అది ప్రకటిస్తోంది. ఎం. ఆర్. జయకర్, లీగ్ సభ్యులుకూడా రాజ్యాంగ సభకు వచ్చేవరకూ తీర్మానాన్ని వాయిదా వేయాలని సూచిస్తూ తెచ్చిన సవరణ నిన్న ఉపసంహరించుకో బడినందున, తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడడానికి అవకాశం కలిగింది.

నెహ్రూ తీర్మానంపైచర్చ

ఢిల్లీ, జనవరి 21

ఈవేళ రాజ్యాంగ నిర్మాణసభలో పండిత నెహ్రూ తీర్మానాన్ని బలపరుస్తూ మరో 11 మంది సభ్యులు ఉపన్యసించారు. వీరిలో 6 గురు అల్పసంఖ్యాకవర్గాలకు చెందినవారు.

కె మాధవమీనన్‌గారిలా మాట్లాడారు: "ఈ తీర్మానం విషయంలో ఇప్పటికే చాలా జాగు చేశాం. వెంటనే దీన్ని ఆమోదించకపోతే, మన ధర్మాన్ని మనం నెరవేర్చని వారం అవుతాం. ఇతరులు హాజరు కావంత మాత్రాన మనం వేచియుంటే, మొండిఘటాలకు తలవొంచినవాళ్ళ మవుతాం."

బి. దాసు మాట్లాడుతూ, లీగ్ సభ్యులు కూడా రాజ్యాంగసభలో పాల్గొని, మనం యేమి పొరబాట్లు చేస్తున్నామో చెప్పవచ్చు: మూడవపార్టీయైన బ్రిటిష్ పాలకవర్గాన్ని ఓడించడంలో కాంగ్రెసుతో లీగు చేతులు కలపడం అవసరం — అని హెచ్చరించారు.

దేశవిభజనవల్ల అందరికీనష్టమే

ఆదివాసుల తరపున దేవేంద్రనాథ్ సామంత్ యిలా చెప్పారు: "ఏ రాజ్యాంగ చట్టమైనా జనసామాన్యానికి ఉపయోగపడేటట్లుండాలి. అల్పసంఖ్యాకుల అనుమానాలను తీర్చేవిధంగా ఉండాలి. దేశాన్నిముక్కచెక్కలుగా చీల్చడంవల్ల ఎవరికీ లాభం ఉండదు, అందరికీ నష్టమే."

రెండు ప్రమాదాలు

భారత క్రైస్తవుల తరపున డిసౌజా ఇలా మాట్లాడారు:

"మనం రెండు ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తపడాలి. మొదటిది: ఎదుటివారిని ఒప్పించడంవల్ల కాకుండా, బలవంతంగా నిర్ణయాలు చేయడం. రెండు: జాతి మైత్రీతనసాధించడంకోసమని అల్పసంఖ్యాక వర్గాల హక్కుల నపహరించడం"

హెచ్. సి. ముఖర్జీ (భారత క్రైస్తవుడు) మాట్లాడుతూ, తీర్మానంలో తనను ఎక్కువగా ఆకర్షించిన భాగాలు ఆలోచనా స్వాతంత్ర్యం, వాక్ స్వాతంత్ర్యం, మతస్వాతంత్ర్యం, ఆరాధనాస్వాతంత్ర్యం,వృత్తిస్వాతంత్ర్యం, సమావేశ స్వాతంత్ర్యం - వీటిరక్షణ అన్నారు. అల్పసంఖ్యాకులందరికీ తగిన రక్షణలు తీర్మానంలో వున్నాయని ప్రశంసించారు.

పాకిస్తాన్ ఏర్పడితే హరిజనులకు నష్టం

హరిజనుల తరపున ఖాండేకర్ యిలా ఉపన్యసించారు:

"ఈ తీర్మానం అల్పసంఖ్యాక వర్గాలన్నింటికి సమానహోదా ఇస్తోంది. అనేక శతాబ్దాలుగా హరిజనులు ఎన్నో అవమానాలు భరిస్తున్నారు. అయినా, హిందూమతంనుంచి వారు వేరైపోరు. వివిధ గ్రూపులుగా రాజ్యాంగసభ విడిపోయి పాకిస్తాన్ రాజ్యం ఏర్పడితే, హరిజనులకుకూడ చాలా నష్టం వాటిల్లుతుంది. తూర్పుబెంగాల్లో హరిజనులు చెప్పరాని బాధలు పడ్డారు."

ప్రేటర్ (ఆంగ్లో ఇండియన్) ఉపన్యసిస్తూ, నెహ్రూ తీర్మానం రాష్ట్రీయ స్వపరిపాలనకు అవకాశం ఇచ్చినందుకు అభినందించాడు. లీగ్ సహకారం కొరకు, తీర్మానాన్ని వాయిదా వేయడం మంచిదని తాను ...

(మిగతా 4 వ పేజీలో)

వెంకటగిరి కాలేజీలో 47 గురి నిరశనవ్రతం

సానుభూతిగా నెల్లూరులో హర్తాళ్

(మా విలేఖరి)

నెల్లూరు, జనవరి 22

వెంకటగిరి కాలేజీప్రిన్సిపాలు సచ్ఛీలానందవిశ్వే కాలనిర్ణయం లేకుండా కాలేజీని మూసివేయడాన్ని నిరసించుతూ, వెంటనే కాలేజీతెరవాలనీ, డిటెన్షన్లు రద్దుచేయాలనీ కోరుతూ నిన్నటినుండి 47 గురు విద్యార్థులు నిరశనవ్రతంచేస్తూన్నారు. నేడునెల్లూరుపట్టణం అంతా హర్తాళ్ జరిగింది. ప్రజలుచాలా గంద్రగోళపడుతున్నారు.

కోర్టులో విద్యార్థుల విజయం

కొండపూడి ఆదిశేషారెడ్డిగారు ప్రిన్సిపాల్ మీద జిల్లా మునసబుకోర్టులో ఒక దావా వేశారు. విచారణదినానికి ప్రిన్సిపాల్ రానందున జిల్లా మునసబు ఎక్స్ పార్టీ మాండేట్‌రీ ఇంజంక్షన్ ఇచ్చినట్లుఆంధ్ర పత్రిక విలేఖరి తెలుపుతున్నాడు. ప్రిన్సిపాల్ కాలేజీని వెంటనేతెరవాలి, ఉపాధ్యాయుల్ని రప్పించాలి, సమ్మెరోజులలోవిద్యార్థులకుఅటెండెన్సువెయ్యాలి, పెనాల్టీలు,శిక్షలు లేకుండా ఫీజు కట్టుకోవాలి. విద్యార్థులను పరీక్షలకుపంపాలి— అని ఇంజంక్షన్ ఆర్డరు ఇవ్వబడిందట.

జనవరి 30 వరకు సప్లిమెంటరీ లిస్టు

మద్రాసు, జనవరి 21

ఈమధ్య కాలేజీలలోను హైస్కూళ్ళలోను సాగుతూన్న సమ్మెలు, పాఠశాలల్ని మూసివెయ్యడం మొదలగు విషయాలను గురించి విద్యాశాఖా మంత్రిని ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి కామ్రేడ్ వి. మధుసూదనరావుగారు కలుసుకొని చర్చించారు. సప్లిమెంటరీ లిస్టులు పంపడానికి గడువు పొడిగించాలనీ, పబ్లిక్ పరీక్షలలో రోజుకు నాలుగు ప్రశ్నపత్రాలనిచ్చే పద్ధతిని మార్చాలనీ కోరారు. రోజుకు నాలుగు ప్రశ్నపత్రాల నివ్వకుండా టైమ్‌టేబుల్ మార్చేటందుకు మంత్రిగారు అంగీకరించారు. సప్లిమెంటరీ లిస్టులు పంపడానికి గడువు జనవరి 30 వరకు పొడిగించమని విద్యాశాఖ డైరెక్టర్‌గారికి తెలియదరిచారు.

దానిమీద ఆంధ్రరాష్ట్ర విద్యార్థిఫెడరేషన్ కార్యదర్శి ఈ విధంగా ప్రకటిస్తున్నారు:

"స్థానిక విద్యాశాఖాధికారులు జనవరి 30 వ తేదీనాటికి సప్లిమెంటరీలిస్టులు పంపించాలని కోరుతున్నాము. అలిస్టులు సకాలంలో పంపబడేటట్లుగా ఆందోళన సాగించవలసిందని విద్యార్థిసోదరులను హెచ్చరించుతున్నాను."

కొల్హాపూర్‌లో 12 గురి అరెస్టు

కొల్హాపూర్, జనవరి 21

కొల్హాపూర్ ప్రభుత్వం,గుమాస్తాలు 9గురు, 3 మంది ప్రజాపరిషత్తు నాయకులు సంస్థానంలో జరుగుతున్న సమ్మెల సందర్భంలో అరెస్టు చేయబడ్డారు.

సమ్మె సాగుతూనేవుంది.

Microfilmed from photocopy

ప్రజాశక్తి
1947 జనవరి 23 : గురువారం

నైజాం పరిస్థితులు
ఆంధ్ర కాంగ్రెసు తీర్మానం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంవారు తెలంగాణప్రాంతం పర్యటన చేసి వచ్చిన తమ ఉపసంఘ రిపోర్టును చర్చించారు. నైజాం సంస్థానంలోని తెలుగు సోదరుల స్థితిగతులను గురించి ఒక దీర్ఘమైన తీర్మానం చేశారు:

ఆంధ్ర ప్రజల ధర్మం

కర్తవ్యం పాలించలేదు

యీ సత్యాగ్రహోద్యమంవల్లనే యీఅర్కంతా పట్టిందని నిరుత్సాహ పరచడానికి ప్రయత్నించేవారు.

అప్పుడు మితవాదులు - ఇన్టివ్‌వాళ్ళు చేసినట్లుగానే నేడు ఆంధ్ర కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానం కూడా చేస్తూంది. తేడా ఏమీలేదు. పాలకుల పీడనకు వ్యతిరేకంగా పోరాడే ప్రజలను బలపరచడం ప్రజానాయకుల ప్రథమ కర్తవ్యం.

అలాచేయకుండా ప్రజాపోరాటాన్ని అణచివేయడం, మధ్యవర్తిగా వెలమణి కావాలని ప్రవర్తించడం ప్రజాసేవకాదు, కర్తవ్య నిర్వహణ కానేకాదు. కేవలం మితవాదుల సంకుచిత పంథా;

అసంబద్ధ ఆరోపణలు

ప్రజా సేవకులు ఎవరు?

బెజవాడ విద్యార్థులపై పోలీసుల లాఠీ పోట్లు

డిటెన్షన్లు రద్దుచేయించుకొనుటకై అనేకచోట్ల విద్యార్థుల పోరాటాలు

బెజవాడ, జనవరి 22

బెజవాడ హిందూ హైస్కూలులో డిటెన్షన్లకు వ్యతిరేకంగా విద్యార్థుల సమ్మె సాగుతూనేవుంది. విద్యార్థి ఫెడరేషన్, విద్యార్థి కాంగ్రెస్ సంస్థలు రెండూ...

చల్లపల్లి హైస్కూల్లో సమ్మె సాగుతూవుంది

బెజవాడ హిందూ హైస్కూలు మూసివేత

విజ్ఞప్తి

రాపూరు తాలూకాలో 8 బి॥ మొక్కజొన్నలు

కృష్ణాజిల్లా తాలూకా పార్టీ మహాసభలు

లేఖలు

ఒంట్లకార్మికుల యిబ్బందులు

గుంటూరు, జనవరి 22

గుంటూరులో ఆయిల్ మిల్లులు, రైస్ మిల్లులు 17 ఉన్నాయి...

రాజమండ్రిలో ఫైర్‌సర్వీస్ పనివారి సమ్మె

బెజవాడ తాలూకా ఇన్‌ఫీరియర్ సర్వెంట్సు సభ

పండించేవానికే పొలం వుండాలి
పంటలో నాల్గోవంతే కౌలురేటుగా వుండాలి

ఆచంట ఫిర్కా కౌలుదార్ల సభలో తీర్మానాలు

చినమల్లం, జనవరి 19

ఆచంట ఫిర్కా కౌలుదార్ల మహాసభ 17వ తేదీన చినమల్లం గ్రామంలో పశ్చిమగోదావరి జిల్లా రైతుసంఘ ఉపాధ్యక్షులైన శ్రీ ... అధ్యక్షతను జరిగింది. 10 గ్రామాలనుండి 150 మంది కౌలుదార్లు ప్రతినిధులుగా వచ్చారు...

పండినా, ఎండినా మగాణిలోని పద్దతి పూర్తిగా పోవాలి

ధాన్యం ధర బస్తా 13 రు 11 అ నిర్ణయించాలి

కౌలుదార్లపై కుంచవరం అగ్రహారీకుని బెదిరింపు

కమ్యూనిస్టుపార్టీ నిధికి కష్టజీవుల తోడ్పాటు

కోలంక ఎస్టేటులో అడవుల దురాక్రమణ
రైతుభూముల అపహరణ

పిఠాపురం, జనవరి 19

పిఠాపురం తాలూకా రైతుసంఘంవారు యిలా ప్రకటిస్తున్నారు.

పిఠాపురం తాలూకాలో, కోలంక యస్టేటులోని చెందుర్తి గ్రామానికి ఆనుకొని సుమారు 900 యకరాల అడవివుంది. చెందుర్తి, వన్నెపూడి, గొరసపల్లి, చేబ్రోలు, కర్తిపూడి గ్రామాలలోని వ్యవసాయ కూలీలు ఈ అడవిమంచి కర్ర, కంప తెచ్చుకొని జీవిస్తుంటారు. రైతులు పశువులను, మేకలను మేపుకుంటారు. ఈ విధంగా అడవి సంపదను ఆ గ్రామవాసులు తరతరాలనుంచి అనుభవిస్తున్నారు.

పెదలంక స్కీమును వెంటనే పూర్తిచేయాలి
రైతుసంఘంవారి సూచనలు

బుకింగ్, పార్శెల్, గుడ్స్ క్లర్కులకు వాచ్‌మెన్‌లకూ 8 గంటలపనే వుండాలి

రైల్వే ఎడ్జూడికేటర్ విచారణలో లేబర్ యిన్‌స్పెక్టరు అర్మగంగారి సాక్ష్యం

మద్రాసు, జనవరి 21

యం. ఎస్. యం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ తరపున 28 గురి సాక్షుల విచారించబడ్డారు. తర్వాత లేబర్ ఇన్‌స్పెక్టరు అర్మగంగారు, రైల్వే యజమాన్య ప్రతినిధి శంకరయ్యర్‌గారి సాక్ష్యంతో, రైల్వే ఎడ్జుడికేటర్ విచారణ జనవరి 17 న ముగిసింది.

రైల్వే యజమాన్య ప్రతినిధి శంకరయ్యర్ కృత్రిమ జవాబు

బెంగుళూరు స్టేషన్‌లో రైల్వే కార్మికుల సమ్మె

హెచ్. ఏ. సి. కార్మికుల సమ్మె నోటీసు

మైకా ఫ్యాక్టరీలలో కార్మికుల ఇబ్బందులు

రాజ్యాంగసభ

(మొదటి పేజీ తరువాయి)

సారి వాదించానని, కాని లీగ్ పాల్గొననందున తీర్మానాన్ని ఇప్పుడు పాసు చేయడమే మంచిదని అనుకున్నాను, అనుమతించి వివరంగా చెప్పరించారు:

"శాసనసభల్లో మాదిరిగా మనం మెజారిటీ వోటు ప్రకారం నిర్ణయాలు చేయవచ్చు. సంప్రతింపుల ద్వారా ఏకాభిప్రాయం కోసం ప్రయత్నించుదాం."

జయకర్ సవరణ ఉపసంహారించుకోబడింది

తరువాత జయకర్ లేచి, లీగ్ సహకారం కొరకు రాజ్యాంగసభ వాయిదా వేయబడినా, లీగ్ నాయకులు పాల్గొనలేదనీ అందువల్ల తన సవరణను ఉపసంహరించుకొంటున్నాననీ తెలియజేశారు. కాని, లీగ్ సహకారం కొరకు మరొక ప్రయత్నం చేయాలంటూ ప్రొప్పరించడం కోసం, జయకర్ ఒక స్టేటుమెంటు యిస్తానన్నారు. వెంటనే గోవిందవల్లభపంతు, ఇంకా మొదలయినవారు ఆక్షేపణ తెలియజేశారు. ఒకసారి సవరణను ఉపసంహరించుకొన్న తర్వాత, అందులోని అంశాలనే స్టేటుమెంటు రూపంలో ప్రతిపాదించడం సరికాదని వారు వాదించారు. అధ్యక్షుడు కూడా, జయకర్ ఆ మాట్లాడానికి వీలు లేదని రూలింగ్ యిచ్చారు.

విశ్వంభరనాథ త్రిపాఠీ మొదలయిన మరికొందరు కూడా ప్రసంగించారు.

సభ్యుల హక్కులకు పోలీసు ఆటంకాలు

రాజేంద్రబాబుకు లాహిరీ లేఖ

(మా విలేఖరి)

ఢిల్లీ, జనవరి 21

రాజ్యాంగ నిర్మాణసభలో సభ్యుడైన కామ్రేడ్ సోమనాథ లాహిరీ, యీ సభ అధ్యక్షులైన రాజేంద్రప్రసాద్‌కొక లేఖ వ్రాశారు. ఆ లేఖలో, జనవరి 14వ తేదీన కలకత్తా పోలీసు సిపాయిలు పత్రాలను (బెంగాల్ ప్రభుత్వం 'ఆపరేషన్ ఎస్టైలం' అనే పత్రాన్ని ప్రచురించింది.) స్వాధీనం చేసుకోవటానికి తనమీద, తన గదిని సోదా చేసి, అనేక కాగితాలతోబాటు రాజ్యాంగసభ సమావేశంలో తాను యిచ్చిన ఉపన్యాసాన్ని, రాజ్యాంగసభకు సంబంధించిన తన కార్యకలాపాల కాగితాలను కూడా లాక్కుపోయినట్లు చెప్పారు.

లేఖలో యిలా వ్రాశారు:

"రాజ్యాంగనిర్మాణసభ కార్యకలాపాలకు సంబంధించిన కాగితాలను, ప్రయివేటు నోట్సును పోలీసులు యీవిధంగా లాక్కుపోతుంటే, ఆసభలో సభ్యుడుగా వున్నవారు స్వేచ్ఛగా తమవిధులను నిర్వర్తించడం అసాధ్యమవుతుంది. ఇలా జరిగితే, రాజ్యాంగనిర్మాణసభకు సర్వాధికారాలు ఉన్నాయనీ, దానిసభ్యులు స్వతంత్ర ప్రజల ప్రతినిధులనీ, చెప్పడం పరిహాసాస్పదమవుతుంది."

వివిధ దేశాలలో రాజ్యాంగసభ ప్రతినిధులు ఇలాంటి సోదాలకు, నిర్బంధాలకు గురికాకుండా ఉండడానికి ఎట్టి రక్షణలీయబడ్డాయో, ఎలా వాటిని ఉపయోగించుకున్నారో, కామ్రేడ్ లాహిరీ ఉదహరించి, ఇలా వ్రాశారు:

"ఒకవైపు మనం సర్వాధికారాలుగల రాజ్యాంగ సభలో సభ్యులుగా ఉంటున్నామని చెప్పుకొంటూ, మరొకవైపు సాధారణ పౌరులకుండే హక్కులను ఉపయోగించుకోకుండా ఉండగలమా— అనే ప్రశ్న ఇప్పుడు ఉదయిస్తోంది."

రాజ్యాంగసభ సభ్యుల హక్కులు కేవలం లాంఛనాలు కావని తెలియజేస్తూ ఆయన ఇలా వ్రాశారు: "భావి భారత రాజ్యాంగాన్ని గూర్చి రాజ్యాంగసభలోనూ, బయటా ప్రచారం చేసుకోడానికి సభ్యులకు హక్కు ఉండాలి. అట్టి ప్రచారం ప్రస్తుత ఇండియా ప్రభుత్వానికి వ్యతిరేకమనే సాకుతో పోలీసులు తమ ఇష్టం వచ్చినట్లు సభ్యుల్ని సోదా చేయడం, అరెస్టు చేయడం, జైల్లో పెట్టడం జరిగితే, రాజ్యాంగసభయొక్క కార్యకలాపాలు ఒక ప్రహసనంగా తయారవుతాయి."

తక్షణమే యిట్టి విషయాలను అరికట్టడానికి చర్య తీసుకోవలసిందని లాహిరీ కోరారు.

తెలంగాణా పల్లెటూళ్లలో రాక్షస రాజ్యం

(మా విలేఖరి)

జనగాము, జనవరి 19

'రాక్షస రాజ్యం, రాక్షస రాజ్యం' అని నోటితో పలకడమేగాని ఎప్పుడేనా మీరు ప్రత్యక్షంగా చూశారా? చూడాలనివుంటే మాదర్ గ్రామం రండి.

దర్గాపల్లి జనగాము తాలూకాలోది. పస్నూరు రాఘవరావు అనే అతను మక్తాదారు. (మక్తాదారు అంటే ప్రభుత్వపు భూములను వేలం పాటలో పాడుకొని వానిని తిరిగి రైతులకు కౌలుకిచ్చేవాడు) గ్రామంలోని రైతులందరూ అతని కౌలుదార్లే. ఒక్కరికీ స్వంతానికి సెంటు భూమి లేదు. ప్రతి సంవత్సరం కొంతభాగం దిని భూములనుంచి తొలగించడం, అదంతా స్వంత సేరీగా మార్చి మళ్ళీ వాళ్ళచేతనే చాకిరీ చేయించడం సాగిస్తున్నాడు. ఈ విధంగా నాలుగు మాసాల క్రితం వరకు జరిగింది.

రైతుల ప్రతిఘటన

4 మాసాల క్రితం గ్రామంలోని రైతులు ఆంధ్ర మహాసభ పెట్టుకున్నారు. దేశముఖు స్వాధీనం కాగా మిగిలిన భూమిని లాగివెయ్యకుండా ప్రతిఘటించడానికై తయారయ్యారు.

అయితే నైజాం ప్రభుత్వం ఏంచేసిందను కున్నారు? వెంటనే ఆ భూమినంతనూ రాఘవరావు కోర్టుమీద వేలానికి పెట్టారు. జనగాము అనంతరెడ్డిపేర పాట కొట్టివేయించారు. బలాత్కారంగా ఆ భూమిని స్వాధీనం చేసుకొన్నారు.

86 గురి మీద దొంగకేసులు

అంతటితో మక్తాదారు తృప్తిచెందలేదు. రైతులు ఆంధ్రమహాసభ పెట్టుకున్నారనే కోపంతో ప్రజలమీద కత్తిగట్టారు. అనేకవిధాల హింసలు పెడుతున్నారు. దొంగ కేసులయితేనేం, నష్టపరిహారం కేసులయితేనేం, దొమ్మి కేసులయితేనేం, 86 గురి మీద కేసులు నడిపిస్తున్నారు.

దానితోనూ ఆగలేదు. ఇళ్ళు సోదాచేయడం, తిట్టిబెదిరించడం, మనుష్యులను కొట్టించడం, జుల్మానాలు (వీటిని మక్తాదారే విధించి వసూలు చేస్తున్నాడు) వసూలు చేయడం నిత్యకృత్యం అయిపోయింది.

బొబ్బిలి అయ్యన్న అనే గ్రామ ప్రముఖుని రౌడీలచే అరెస్టు చేయించారు. తీవ్రంగా కొట్టించారు. ఆయన ఎనుము అమ్మి ఇంట్లో పెట్టిన రు 125/- లు జుల్మానా పేరుతో అపహరించారు.

ఇండ్లు కొల్లగొట్టారు

ది 26-12-46 వ తేదీన పలందాను వెంకయ్య, అవుల అప్పయ్య, రాళ్ళపల్లి అరయ్య, మరియిద్దరు రైతులను రౌడీలచేత తీవ్రంగా కొట్టించి వారినుండి రు 300/- లు (ఇంట్లోవున్న పట్టును) జుల్మానాలు వసూలుచేసి, మరో రు 1000/- లు జుల్మానాకై బలవంతంగా పత్రాలు వ్రాయించుకున్నారు. నూకల వీరయ్య అనే రైతు దొరకకపోతే, ఆయన పశువుల్ని పనస్థలంలో కట్టివేసుకొని తాలూకా కచేరీలో దనపేర వేలం అయిపోయినట్లు రికార్డు చేయించుకున్నారు.

అమృతరావు అనే దేశముఖు రౌడీలను వెంటపెట్టుకుని పోయి రామలింగయ్య అనే రైతు ఇంటిపై 11-12-46న దాడిచేసి రు1000 లకు పైగా దోచుకొన్నారు. రామలింగయ్యను ఇంటిలోని ఆడవాళ్ళను కూడా క్రూరంగా కొట్టారు. ఈవిధంగా మరి ముగ్గురి యిళ్ళు దోపిడీచేయించి వారిని కొట్టించారు.

ఇండ్లు తగులబెట్టారు

పూవల రత్తయ్యగారి యిల్లు తగులబెట్టారు. కిష్టిబోయిన కాయన్న, వెంకట్రామయ్యగార్ల కొట్టాలు తగులబెట్టారు. అప్పయ్యగారి పెంటపోగు పాడుచేశారు.

కాని ప్రజలు లొంగలేదు.

5-1-47 నాడు నైజాం యువరాజు కామారెడ్డి గూడెం వచ్చినప్పుడు గ్రామ ప్రజలంతా కలిసి సంతకాలు పెట్టి మక్తాదారు దౌర్జన్యాలను మహజరురూపంలో సమర్పించారు.

మహజరు వచ్చి ఎన్నాళ్లైనా, గ్రామ జీవితం దుర్భరం చేస్తున్న రాఘవయ్య దుర్మార్గాలను సాగనివ్వకూడదని ధర్మాపుర ప్రజలు దృఢనిశ్చయంతో వున్నారు.

మిత్రరాజ్య నిర్ణయాన్ని స్మట్సు కాలదన్నాడు

భారతీయుల పట్ల వైఖరి మార్చుకోడట

కేప్‌టౌన్, జనవరి 21

స్మట్సు ప్రభుత్వం దక్షిణాఫ్రికా భారతీయులపట్ల తన వైఖరిని మార్చుకోవాలనీ; నైరుతి ఆఫ్రికాను మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వం క్రింద పెడుతూ ఒక ఒడంబడిక తయారు చేయాలనీ, మిత్రరాజ్యమహాసభ ఇటీవల నిర్ణయించింది.

ఈ నిర్ణయాలను స్మట్సు కాలదన్ని నిశ్చయించారు. తన నిశ్చయాన్ని ఈరోజు దక్షిణాఫ్రికా శాసనసభలో వెల్లడించారు. "మాల పల్లి చట్టం అమలు జరుగవలసిందే. దక్షిణాఫ్రికాలో భారతీయులు పూర్తి పెత్తనం సంపాదించి, బొంబాయిలాగానే దర్బాన్ కూడా తమ రేవుపట్టణంగా మార్చుకోకుండా వుండాలంటే ఆ చట్టం అత్యవసరం.

"నైరుతి ఆఫ్రికాను మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వంక్రింద పెడుతూ ఒడంబడికను మేము తయారు చేయదలచుకోలేదు. 1920నుంచి చేస్తున్నట్లే, దక్షిణాఫ్రికా శాసనాలను అమలుజరిపి ఇక ముందుకూడా నైరుతి ఆఫ్రికాను పరిపాలింప నిశ్చయించుకొన్నాము" అని స్మట్సు ప్రకటించారు.

ఫాసిస్టు మలాన్ తోడ్పాటు

ప్రతికూలపక్ష నాయకుడూ, పేరుపొందిన ఫాసిస్టూ అయిన డాక్టరు మలాన్ స్మట్సు ప్రకటనను భలే భలే అన్నారు. "దక్షిణాఫ్రికా భారతీయ సమస్యను పరిష్కరించడానికి ఒక్కటే మార్గముంది. వారినిక్కడినుంచి ఇండియాకో, మరెక్కడికో తరిమివేయాలి. వారు ప్రభుత్వంపై విద్రోహం చేస్తున్నారు. ఇతర దేశాలకు ప్రచారం చేసి, దాని పేరు ప్రతిష్ఠలను పాడుచేస్తున్నారు, అంతేకాదు. యూరోపియన్లను వ్యతిరేకించగా ఇతర జాతులు సాగిస్తున్న ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారు" ని ఇతను చిందులుతొక్కారు. దక్షిణాఫ్రికాలోని యూరోపియనేతరులను యూరోపియన్లతో సరిసమానంగా చూడ్డం మిత్రరాజ్యసమితి నిర్ణయంయొక్క భావమనీ, అలాచేస్తే యూరోపియన్లు బతకగలరా— అని ఈ ఫాసిస్టు గుండె బాదుకున్నాడు.

మిత్రరాజ్యసమితి రెండు నిర్ణయాలను దక్షిణాఫ్రికా తృణీకరించాలని మలాన్ స్మట్సు ప్రకటనకు పూర్వమే శాసనసభలో ఒక తీర్మానం పెట్టారు. ప్రభుత్వం ఆ తీర్మానాన్ని ఆమోదించినట్లు స్మట్సు ప్రకటనే స్పష్టం చేస్తోంది.

మిత్రరాజ్యసమితి తన అధికారాన్ని నిలబెట్టుకోవాలి

మిత్రరాజ్య మహాసభలో భారతీయ ప్రతినిధిగా పాల్గొన్న సర్. మహారాజసింగు మలాన్ తీర్మానాన్ని గురించి ఇలా అన్నారు: "మలాన్ పాశీ తీర్మానం పెట్టడం వింతకాదు. మిత్రరాజ్యసమితి తన అధికారాన్ని నిలబెట్టుకోవాలి."

భద్రతా సంఘం

ఆల్బేనియాపై బ్రిటిష్ ఫిర్యాదు చర్చిస్తుంది

న్యూయార్కు, జనవరి 21

ఆల్బేనియాపై బ్రిటిష్ ఫిర్యాదును కార్యక్రమంలో చేర్చాలా వద్దా అని భద్రతాసంఘంలో ఈవేళ చర్చ జరిగింది. ఒక ప్రాథమిక విచారణ కమిటీనిపెట్టి తగాదాను పరిష్కరించుకుందామని ఆల్బేనియా ప్రభుత్వం బ్రిటనుకు సూచించింది; ఆ విధంగా పరిష్కరించుకుంటే బాగుంటుందని సోవియట్ ప్రతినిధి గ్రోమికో వాదించారు.

వోటింగులో, బ్రిటిష్ ఫిర్యాదును కార్యక్రమంలో చేర్చాలన్న ప్రతిపాదన నెగ్గింది. సోవియట్ ప్రతినిధి వోటింగులో పాల్గొనలేదు.

ఆయుధ విసర్జన సమస్యను విచారించ [illegible] తేదీవరకు వాయిదా వేయాలని అమెరికా ప్రయత్నిస్తోంది. కొత్త విదేశాంగ మంత్రి విషయాలనన్నిటినీ తెలుసుకోడానికి కొంత వ్యవధి కావాలని అమెరికావాదన.

ఇండోచైనా పట్ల ఫ్రెంచి కొత్త ప్రధాని వైఖరి

పారిస్, జనవరి 21

ఈవేళ ఫ్రెంచి శాసనసభలో, ప్రధానిగా నియమింపబడిన పాల్ రెమాడియర్ మాట్లాడుతూ ఇండోచైనానుగురించి ఇలాఅన్నారు: "ఇండోచైనాలో అంతా సంపూర్తిగా శాంతియుతంగానే సాగుతూంది. అక్కడి ఫ్రెంచి సైనికులకు ఏకొరతా వుండదు.

"ఫ్రెంచివారి ప్రాణాలకు అపాయం లేకుండ చూడకతప్పదు. అక్కడి విదేశీయులను, మనతో స్నేహంగా వుండే ఇండో-చైనీయులను కాపాడవలసిన బాధ్యత ఫ్రాన్సుపై నుంది. రాకపోకలను తిరిగి నిరాటంకం చేయకతప్పదు.

"సరియయిన వారిని [illegible] జరుపగలవారితో సంప్రతింపులు ప్రారంభించగల అవకాశం త్వరలోనే కలుగుతుందని ఆశిస్తున్నాను.

"ఆ అవకాశం కలిగినప్పుడు, ఫ్రెంచి యూనియన్ రాజ్యాంగానికి అనుబంధంగా వుంటూ వీట్-నామ్ స్వతంత్రంగా వుండడానికి, ఇండో-చైనాలోని వివిధప్రాంతాలన్నీ ఒకేరాజ్యంగాకలిసి వుండాలనికోరితే అందుకు అంగీకరించడానికి మేము వెనుకాడము."

ఇప్పుడు హో-చి-మిన్ నాయకత్వం క్రింద వున్న ప్రజాప్రభుత్వాన్ని పడగొట్టి తమ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని దాని స్థానంలో పెట్టాలని వలసమంత్రి మౌటెట్ ఉద్దేశిస్తున్నారు. రెమాడియర్ మాటలీ దురుద్దేశాన్ని బలపరుస్తున్నాయి.

ఇండోచైనాలో యుద్ధం

ఇండోచైనా రాజధాని అయిన హనోయి చుట్టూవున్న కోస్తను పూర్తిగా స్వాధీనం చేసుకోడానికి ఫ్రెంచి సేనలు ప్రయత్నిస్తున్నాయి. దీనికోసం బాంబర్ విమానాలను, ఫిరంగిదళాలను విస్తారంగా ఉపయోగిస్తున్నారు

హో-చి-మిన్ శాంతినే కోరుతున్నాడు

ఫ్రెంచి అధ్యక్షునికి సందేశం

సైగాన్, జనవరి 20

విన్సెంటు ఆరియోల్‌ను, ఫ్రెంచి అధ్యక్షునిగా ఎన్నుకోబడినందుకు అభినందిస్తూ ఇండో చైనా అధ్యక్షుడు డాక్టరు హో-చి-మిన్ ఒక సందేశం పంపారు.

"మీ ఉదారస్వభావము, ఉన్నతాదర్శాలు నేనెరుగుదును. అందువల్లనే తక్షణమే శాంతి నెలకొల్పడానికి మీకు సూచనలు చేయబోతున్నాను. శాంతిద్వారానే మన రెండు దేశాలనూ, వాటిమధ్య సత్సంబంధాలను కాపాడుకోగలం", అని తెలిపారు.

పోలెండు ఎన్నికల ఫలితాలు

వార్సా, జనవరి 21

పోలెండు ఎన్నికల తుది ఫలితాలు ప్రకటించబడ్డాయి. శాసనసభలోని మొత్తం 444 స్థానాల్లో ప్రజాస్వామిక ఐక్య సంఘటనకు 383 స్థానాలు, అభివృద్ధి విరోధి మికోలాజిక్ పార్టీకి 27 స్థానాలు, క్యాథలిక్కు పార్టీకి 17, పోటీ రైతుపార్టీకి [illegible], నాన్ పార్టీ కాథలిక్కులకు 3, మరొక పార్టీకి ఒకస్థానమూ వచ్చాయి.

ఈ 444 స్థానాలుకాక, ప్రభుత్వం మరొక 72 స్థానాలను నింపుతుంది. దేశం మొత్తం మీద ఆయాపార్టీలకువచ్చిన వోట్లనామోషాను బట్టి ఈ 72 స్థానాలను నింపుతారు.

ఇరాక్‌లో ఎన్నికలు

ప్రజాపక్షాలపై నిర్బంధం

బాగ్దాద్, జనవరి 21

ఇరాక్ ప్రభుత్వం ఇటీవలనే మంత్రి ఎన్నికలు జరపబోయింది. ఈ లోగానే కమ్యూనిస్టుపార్టీని నిషేధించింది. ఇతర అతివాద పార్టీలు, తమపైనున్న నిర్బంధాలను నిరసిస్తూ ఎన్నికలను బహిష్కరించడానికి ఈ నెల ఏడవ తేదీన తీర్మానించాయి.

ఇరాన్ ఎన్నికలు

ఇరాన్‌లో ఎన్నికలు ఇంకాపూర్తికాలేదు. విజయం తన పార్టీదేనంటూ ప్రధాని మల్తానే అప్పుడే ప్రకటిస్తున్నారు. ప్రజాపార్టీ అయిన టూదేపార్టీ, ఇతర ప్రజా పక్షాలు ఎన్నికలను పూర్తిగా బహిష్కరించాయి.

ఫ్రెంచి శాసనసభకు కొత్త అధ్యక్షుడు

పారిస్, జనవరి 21

ఫ్రెంచి శాసనసభ అధ్యక్షునిగా ఉండిన విన్సెంటు ఆరియోల్ ఫ్రాన్సు అధ్యక్షునిగా ఎన్నుకోబడడంవల్ల, శాసనసభ అధ్యక్షునిని తిరిగి ఎన్నుకోవలసి వచ్చింది. ఈవేళ ఆ ఎన్నిక జరిగింది. రాడికల్ పార్టీ నాయకుడయిన ఎడ్వర్డ్ హెరియట్ 420 వోట్లతో ఎన్నుకోబడ్డారు. కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీలు వేరే అభ్యర్థుల్ని పెట్టలేదు.

కలకత్తా ట్రాంవేసువారి సమ్మె

కలకత్తా, జనవరి 21

జీతాల పెరుగుదల, పెన్షను బోనసు, అధికమైన ప్రావిడెంటుఫండు కొరకు కలకత్తా ట్రాంవేసువారి సమ్మె నేడు ప్రారంభమయింది. కండక్టర్లు, డ్రైవర్లు, ఇన్‌స్పెక్టర్లు (మొత్తం 7వేలమంది), వర్కుషాపు గుమాస్తాలుకూడా సమ్మెలో చేరారు.

గత రెండున్నర సంవత్సరాలలో యిది ట్రాంవేసువారి 6వ సమ్మె. ఎప్పటికప్పుడు విచారణకర్తను వేయడం, మోసపుచ్చడం పరిపాటిగా ఈసారి కార్మికులు ప్రభుత్వం యొక్క విచారణకర్త నియామకాన్ని తిరస్కరించారు.

బొంబాయిలో వలంటీరుదళం

న్యూఢిల్లీ, జనవరి 20

బొంబాయిలో కొంతమంది యువకులు వీట్-నామ్ సహాయ వలంటీరుదళంగా ఏర్పడ్డారు. దీనికి నాయకత్వం వహించ వలసిందిగా ఆజాద్ హింద్ ఫౌజుకు చెందిన జనరల్ భోన్స్లేను కోరబోతారు.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada. Consulting

END OF ISSUE